ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 20 ఫిబ్రవరి,2024,పేజీలు 10


## ప్రతి దరఖాస్తు పరిష్కారం దిశగా చర్యలు

### - జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తు క్షుణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు



తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత్ హేమంత్ బోర్ కడే అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భావన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు కాగజ్నగర్ రాజ్యసభ మండల అధికారి ఆశ పోయిన సురేష్ తో అర్జీ ధర్నా నుండి దరఖాస్తుల స్వీకరిం జైపూర్ మండలం కమాన్ పటేల్ గ్రామానికి చెందిన మేమ్చారు. జైపూర్ మండలం సోను పటేల్ గూడా గ్రామానికి చెందిన గెడ నందిని ప్రియ తాను డిగ్రీ పూర్తి చేశాను అని తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ డాక్టర్ చేసుకున్న రు మండలం బొట్టుపల్లి గ్రామం చెందిన పోతరాజుల రోజా రమ్మని తమ గ్రామ శివారులో ఉమ్మడి వారసత్వ వ్యవసాయ భూమిని కానీ కట్టి భూమి మొత్తం ఒకరి పేరిట అధికారులలో కొనసాగుతుందని సమాన భాగంగా విభజించి కట్టబాసి పుస్తకాలను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

తరువాయి...2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా కృషి

### ● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

తరువాయి...2లో



## పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - అదనపు కలెక్టర్ శ్యామల దేవి



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 20 సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.మొత్తం పరీక్షా కేంద్రాలు 30 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం విద్యార్థులు 11666, ద్వితీయ 9861. మొత్తం 21,527. మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 01 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు.

తరువాయి...2లో

## తిరుమల సన్నిధిలో కోలాటంతో అలరించిన పట్టణ మహిళలు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్.**



తెలుగు జానపదుల్లో ఆబాల గోపాలాన్ని అలరించిన సామూహిక కళారూపాల్లో కోలాటం ఒకటి. మందమర్రి పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థానానికి చెందిన మహిళ కార్యకర్తలు తిరుపతిలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి సన్నిధిలో రథసప్తమి వేడుకల్లో కోలాటంతో అలరించారు. పట్టణానికి చెందిన బాల గణపతి కోలాటం టీం మహిళలు దాస ప్రాజెక్ట్ వాసు మాస్టర్ ఆధ్వర్యంలో తన బృందంతో కలిసి తిరుపతిలో రథసప్తమి వేడుకల్లో ఏకరూప దుస్తులు ధరించి ఉత్సాహంగా చేస్తున్న కోలాటం చూపరులను కనువిందు చేసింది. తమకి తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలో తమ కళను ప్రదర్శించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు వల్లాల భాగ్యలక్ష్మి, మంజుభాషిని, కనకం లావణ్య, ఎనగందుల విజయ, కొండిల్ల లావణ్య, పిల్లి స్రవంతి, బచ్చలి సరోజ, డి శ్రీదేవి, జె పద్మ, బి మల్లేశ్వరి, గంప శ్రీదేవి, వి లలిత, ఈ సృజన, ఏ పద్మ, మాధవి, సరిత, రాధిక, కవిత, రమా, భారతి, భవాని, గీత తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా కృషి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

( మొదటి పేజీ తరువాయి )

బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి ప్రాంతానికి చెందిన నాగుల వీరస్వామి తనకు గ్రామ శివారులో గల భూమి జాతీయ రహదారి విస్తరణ పనులలో కోల్పోయానని, నష్టపరిహారం ఇప్పించడంతో పాటు ఇట్టి భూమిని ఇతరుల పేరిట అక్రమంగా మార్పిడి జరగకుండా తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 2వ వార్డు పిట్టల కాలనీ వాసులు తమ కాలనీలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుతో పాటు కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం క్యాతనపల్లికి చెందిన మీరు గట్టయ్య తాను గతంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమిని తన పేరిట మార్పిడి చేసి పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొలకాని శివకుమార్ తమ తాత పేరిట గల భూమిని వారసులమైన తమ పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన దెబ్బటి చిన్న శంకర్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి సంబంధించి కొందరు తప్పుడు దస్తావేజులు సృష్టించి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు పట్ట పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో విధులు నిర్వహించిన ఫోటో, వీడియో గ్రాఫర్లు తమకు ఎన్నికల విధుల సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సర్దార్ ఖాన్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమి ధరణి లో మిస్సింగ్ జాబితాలో నమోదు చేశారని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన కొంపల రవీందర్ తాను దివ్యాంగుడినని, తనకు మూడు చక్రాల మోటారు వాహనం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం చింతగూడ గ్రామపంచాయతీ విశ్రాంత కార్యదర్శి నర్సయ్య తనకు జరిగిన శస్త్రచికిత్సలకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం రాజలింగు, రత్నం మధునమ్మ, నీలం రాజేశ్వరిలు తమ తండ్రికి చెందిన భూమి ఓపెన్కాస్ట్లో కోల్పోతున్నామని, ఇట్టి భూమి సంబంధిత నష్టపరిహారాన్ని వారసులమైన తమకు సమభాగాలుగా అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సంజీవయ్య కాలనీకి చెందిన జీలకర్ర శ్రావణి తన తల్లి పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పనిచేసి అనారోగ్య కారణంగా మృతి చెందారని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగులేనందున తనకు డిపెండెంట్ క్రింద ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.



హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బీర లలితమ్మ తనకు పోచం పహాడ్ గ్రామ శివారులో గల భూమికి సంబంధించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం గుల్లపాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018 అంగన్వాడీ ఆయా నియామక ప్రక్రియలో దరఖాస్తు చేసుకొని ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని



కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 57 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని, జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - అదనపు కలెక్టర్ శ్యామల దేవి

( మొదటి పేజీ తరువాయి )

పదవతరగతి పరీక్షా కేంద్రాలు 53 ఏర్పాటు చేయడం జరిగిందని,10,507 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.



పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎం ను సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు



అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని , ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు పరిష్కారం దిశగా చర్యలు..జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ కడే

( మొదటి పేజీ తరువాయి )

జిల్లాలోని నడ గ్రామపంచాయతీ వాడికి కూడా గ్రామానికి పిడిమిత రాజ్యలక్ష్మి కానుక తాను దిగిపోయింది తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు మండలం చోర్పల్లి టీంపూ గ్రామ గ్రామానికి చెందిన ఎన్ బాబురావు తను నిరుపేదనని తమతో ఉపాధి కల్పించారని కోరుతూ అర్జీ సమర్పించారు ఆశీర్వాద్ మండలం దస్నాపూర్ గ్రామానికి తన తండ్రి తన తండ్రి పేరుతో ఉన్న పట్టాభూమి జాతీయ రహదారి నిర్మాణం కింద ముంపుకు గురైనట్లుగా చూపుతుందని దీని సవరించి తన పేరిట నిరాశ చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు కార్నర్ పట్టణంలోని నచురల్ నగర్ కు చెందిన మధు మండల్ మెరుపు నిరుపేద అయిన తనకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎక్కడైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు మండలం రైతులు తమ దరఖాస్తులో 2020 సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా గ్రామంలోని చెరువుకు గండిపడటంతో తాము సమన్వయంతో తంతా నగదు జమ చేసి నీరు వృధా పోకుండా చర్యలు తీసుకున్నామని ఈ సంవత్సరం చెరువు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో అందిన దస్త దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సరిగతన పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు జిల్లాలోని పైసలు తాసిల్దార్లు ప్రజావాణి కార్యాలయానికి హాజరై తమ పరిధిలోని దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రావు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహకారి అనిల్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎస్.ఎస్.ఆర్. - 2024 ఓటరు జాబితా

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్ :** ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఓటరు జాబితా రూపకల్పన, సవరణ కార్యక్రమం పూర్తి పారదర్శకంగా జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాన్రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ






భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని, ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి ఆన్లైన్లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలను మేరకు మృతి చెందిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని, 18 సం.ఎల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని శాసనసభ సెగ్మెంట్ల వారిగా నూతనంగా నమోదు అయిన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టార్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, ప్రత్యేక నిఘా బృందాలకు శిక్షణ అందించి ఎన్నికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్-2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు అధికారులు, సిబ్బందికి శిక్షణతో పాటు చెకోపోస్టుల ఏర్పాటు తదితర అంశాలపై కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తు, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**తలమడుగు,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో ఎనర్జీఎస్ నిధులనుండి మంజూరైన రూ.5 లక్షల సిసి రోడ్డు పనులకు సోమవారం భూమి పూజ చేసి, అదే గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించిన తలమడుగు జెడ్పీటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న యాదవ్, గంగారాం, మోహన్, సల్ల దేవన్న, విట్టల్, నారాయణ గ్రామస్తులు తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ జెండా స్థాపన వద్ద 394వ జయంతి వేడుకలను సబ్బండ వర్ణాల వారు ఘనంగా నిర్వహించారు.సోమవారం మండల కేంద్రంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సబ్బండ వర్ణాల యోధుల చిత్ర పటాలతో పాటు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటాన్ని ప్రత్యేక పూజలు చేసి నివలర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి ఎంపిపి పోటే శోభాబాయి మాట్లాడారు మొగలుల దాడుల నుండి హిందూ మతాన్ని రక్షించిన ఘనత మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ దక్కుతుందన్నారు.యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఏరగని యోధుడని కొనియాడారు.ఛత్రపతి శివాజి మహారాజ్ భారత దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారు.కార్యక్రమంలో జడ్పీటిసి అర్కా పుష్పాలత, సొసైటీ చైర్మన్ డొంగ్రే మారుతి పటేల్ మాజీ సర్పంచ్ సుంకట్ రావ్,గణేష్, రాజ్యవర్ధన్,దేవుపూజే మారుతి వివిధ సంఘ నాయకులు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో రూ 120 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి

- ఆరు నెలల్లో నియోజకవర్గ లరూపు రేఖలు మారుస్తాం
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో మారు మూల గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి రూ.,120 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామంలో పర్యటించారు. మాజీ జెడ్పీ టీ సీకారుకూరి రాంచందర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు. తనను నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఆ తర్వాత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగర్తి సత్యనారాయణ నివాసంలో ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. ఆరు నెలల్లో నియోజకవర్గం గ్రామాల రూపురేఖలు మారుస్తానని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే పర్కపెల్లి, బాట్వాన్ పల్లి , తాళ్ల గురిజాల గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకు రామచందర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, నాయకులు నాతరి స్వామి, రామటెంకి హరికృష్ణ, సంకూరు శంకర్, బొలిశెట్టి సుధాకర్,కిరణ్,గోమాస ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.





## హీరాసుక్క జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

### ప్రధాన్ సంఘం జిల్లా అధ్యక్షులు దుర్వ నగేష్

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్**



ఈనెల 26 తేదీన మండల కేంద్రంలో నిర్వహించే హీరాసుక్క జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రదాన్ సమాజ్ జిల్లా అధ్యక్షులు దుర్వ నగేష్ పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో సభకు సంబంధించి స్థలన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ నెల 26 నిర్వహించే హిరాసుక్క జయంతి వేడుకలను కుల సంఘా నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావ్,గ్రామ పటేల్ గెడం జ్ఞానేశ్వర్, విశ్వనాథ్, యాదవ్ రావ్,సోయం రందాస్, గెడం భారత్ తదితరులు పాల్గొన్నారు.

## సారు ప్రాజెక్ట్ రోడ్డును జర చూడండి

**కడెం,ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్ట్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నే చెప్పుకోదగ్గ ఒక మంచి పర్యాటక ప్రదేశం. ఇక్కడికి ఉమ్మడి అదిలాబాద్ నుండే కాకుండా కరీంనగర్, వరంగల్, హైదరబాద్ జిల్లా ల నుండి పర్యాటకులు ఇక్కడికి వచ్చి సరదాగా గడుపుతారు. ప్రాజెక్ట్ చుట్టూ అటవీ ప్రాంతం, ప్రాజెక్ట్‌లో బోటింగ్, హరిత రిసార్ట్‌ల వద్ద పర్యాటకులు సేద తిరుగుతుంటారు. అయితే ప్రాజెక్ట్ మీద నుండి వెళ్ళే రోడ్ మాత్రం బోందలు బొందలుగా వుంది.అక్కడక్కడ కంకర రాళ్ళు వేశారు. అవి వచ్చి వెళ్ళే వాహనాలతో పైకి తేలడంతో మళ్ళీ గుంతలుగా మారి పర్యాటకులు ఇబ్బంది కరంగా మారింది. వెంటనే అధికారులు స్పందించి ప్రాజెక్ట్ రోడ్ ను బాగు చేయించాలని పర్యాటకులు కోరుతున్నారు.

## బీజేపీ కడెం మండల అధ్యక్షునిగా కాశవేని శ్రీనివాస్

**కడెం,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**



కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామ బిజెపి శక్తి ఇన్చార్జి గా కొనసాగిన కాశవేణి శ్రీనివాస్ యాదవ్ బిజెపి కడెం మండల అధ్యక్షుడు గా నియామితులయ్యారు. ఈ మేరకు బిజెపి కడెం మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ను నియమిస్తూ బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కే అంజుకుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి ఒక నియామక పత్రాన్ని విడుదల చేశారు. తమను బిజెపి కడెం మండల అధ్యక్షుడు గా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి కు శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కడెం మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా

### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్ సోమవారం మంచిర్యాల ఏసిపి ఆఫీస్,మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్,మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఉన్న నేరస్తులకు,భూ కబ్జాలకు పాల్పడి, పలు రకాల కేసుల్లో ఉండి ప్రస్తుతం సత్ప్రవర్తనతో,నేర పూరిత జీవితానికి దూరంగా ఉండి మంచి జీవితం గడుపుతున్న వారికి మంచిగా మారేందుకు అవకాశం ఇస్తామని,రౌడీ షీట్స్ ఉంటే చట్టపరిధిలో తీసివేస్తాం అని పోలీస్ కమిషనర్ తెలిపారు.రౌడీ షీటర్,భూకబ్జాలు,దౌర్జన్యాలకు పాల్పడే వారిపై,పీడీఎస్ అక్రమ రవాణా,గుడుంబా,గంజాయి రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసే ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.అనంతరం పోలీస్ అధికారులతో కలిసి మంచిర్యాల గోదావరి నది వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ను పరిశీలించి,దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా,జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు,భక్తుల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు,జాతరలో దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీం ఏర్పాటు,సిసి కెమెరాల ఏర్పాటు,పోలీసు సిబ్బంది సివిల్ డ్రెస్ లలో ప్రజల తో ఉంటూ ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు,పార్కింగ్ స్థలాల గుర్తింపు,త్రాగు నీటి ఏర్పాట్లు,స్నానాల ఘాట్,విద్యుత్ లైట్స్,సౌకర్యం,సీసీ కెమెరాలు,వీడియో కెమెరాల ఏర్పాట్లు పై అధికారులు,ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు,ఆదేశాల ఇచ్చారు. అదేవిధంగా జాతరకు వచ్చే ప్రజలు పోలీసు వారికి సహకరిస్తూ ట్రాఫిక్ రూల్స్ మరియు వాహనాలను రోడ్లపై నిలపకుండా పార్కింగ్ స్థలాల్లో పార్కు చేసుకొని సురక్షితమైన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏ సి పి రత్నపురం ప్రకాష్,మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.పి.రవీందర్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు వెళ్ళిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

### - అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జూనియర్ మీట్ కు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థి జంగంపల్లి ప్రణయ్ చరణ్ (10వ తరగతి)సోమవారం తెలంగాణ రాష్ట్ర జట్టుతో కలిసి వెళ్ళినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. పాట్నా (బీహార్) లో ఈనెల 21నుండి 23వరకు జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్న తెలంగాణ జట్టులో ప్రణయ్ ఆడనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రణయ్ ను తల్లిదండ్రులు వెంకటమ్మ -రాజేందర్ల సమక్షంలో పుష్పగుచ్చాలతో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.అదేవిధంగా సంక్షేమ గురుకులాల రీజినల్ సమన్వయాధికారి(ఆర్సీఓ)కొప్పుల స్వరూపరాణి ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అల్లూరి వామన్,నడిగొట్టి రాకేష్ కుమార్,సాఫ్ట్ బాల్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట పోచన్న,బి.కిరణ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.వేణుగోపాల్,జెవిపి పొన్నం శ్రీనివాస్,ఉపాధ్యాయులు షిండే దత్తప్రసాద్,కొక్కుల రాజేశ్వర్,కోట్రంగి గణపతి,శ్యాంసుందర్ రాజు,వరమని పరమోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## పథకాలు సాధించిన బోథ్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలోని విద్యార్థినులు సెకండ్ నేషనల్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024- బెల్లంపల్లిలో జరిగిన పోటీల్లో పాల్గొని, విద్యార్థినులు ప్రథమ బహుమతిగా ఆరు స్వర్ణ పథకాలను,ద్వితీయ బహుమతిగా ఆరు రజిత పథకాలను, తృతీయ బహుమతిగా నాలుగు కాంస్య పథకలను మొత్తంగా 16 పథకలను తీసుకురావడం జరిగిందని కేజీబీవీ ప్రత్యేక అధికారిని వలిత తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్థినులు ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకుగాను, ఆటలలో మెలకువలు నేర్పి ప్రోత్సహించిన పి. ఈ.టి పుష్పలతకు, కరాటే మాస్టర్ రాజేశ్వర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.



## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మహిళలను సన్మానించిన కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి

**భైంసా,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చైతన్య అనే మహిళాకు కానిస్టేబుల్ ఉద్యోగం లభించింది. ఈ సందర్భంగా మహిళను కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు చేస్తున్న ఉద్యమాన్ని వక్రీకరించడం సరి కాదు

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి కేంద్రప్రభుత్వామ్ ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో దేశవ్యాప్తంగా రైతుల ధర్నాకు దిగివచ్చిన మోడీ మూడు నల్ల చట్టాలను రద్దు చేయడం జరిగింది. ఆ సందర్భంగా మోడీ రైతులకు మద్దతు ధర చట్టాన్ని తీసుకువస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నేటికీ ఆ హామీని నెరవేర్చలేని మోడీ రైతులు చేస్తున్న ఉద్యమాన్ని వక్రీకరించడం దురదృష్టకరమని, ఈ దేశానికి రైతులు వెన్నుముక లాంటివారని వారి సమస్యలు పరిష్కరిస్తేనే ఈ దేశం బాగుంటుందని ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, దాస్,రాములు , నరేష్, ప్రేమ్ , సుమేర్ పాషా పాల్గొన్నారు.




## రైల్వే నిర్మాణం చేయాలని కలెక్టర్‌కు వినతి

**నిర్మల్ ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే నిర్మాణానికి సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.



## సమ్మక్క సారలమ్మ జాతర ప్రత్యేక బస్సులను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే - బెల్లంపల్లి నుంచి 100 బస్సులు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో సమ్మక్కసారలమ్మ జాతర ప్రత్యేక బస్సులను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎంతోప్రతిస్తాత్మకంగా సమ్మక్క సారలమ్మ జాతర కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. సింగరేణి కోల్ బెల్ట్ ప్రధాన పట్టణమైన బెల్లంపల్లి నుంచి మేడారం జాతరకు 100 ప్రత్యేక బస్సులు ఆర్టీసీ నడుపు తుందన్నారు. గత ఏడు బెల్లంపల్లి నుంచి మేడారం జాతర కు 60 బస్సులు నడిపి 16 వేయిల మంది భక్తులను మేడారంకు చెరవేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిరోజు బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సులు 24 గంటలు మేడారం జాతరకు వెళ్ళే భక్తులకు అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని సమ్మక్క సారలమ్మ భక్తులు వినియోగించుకొని మేడారం జాతరకు వెళ్లి దేవున్ని దర్శించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు సూరం సంగీత,కొమ్ముల సురేష్ ,రాము నాయక్ ఆసిఫాబాద్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్,ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సులోమోన్, డిప్యూటీ ఆర్ఎంలు ప్రవీణ్, ప్రణయ్, మాజి మున్సిపల్ చైర్మన్ మత్త మారి సూరి బాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ కర్నూరి రాంచెందర్, టీ పీ సీ సీ ఎన్నికల క్యాంపెనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,టీ పీ సీ సభ్యుడు చిముముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లపై నాటిక ప్రదర్శన

**తలమడుగు,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

మేడారం సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని పర్యావరణాన్ని ప్రకృతిని పరిరక్షించుకుంటూ భక్తులు మొక్కులను తీర్చుకొని సమ్మక్క సారక్క వనదేవతలను కొలుచుకోవాలని తెలియజేస్తూ చక్కటి అభినయంతో ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఖోడద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం పాఠశాలలో నాటికను ప్రదర్శించారు. ఈనాటికకు సంబంధించిన స్క్రిప్ట్ ని పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పెట్కులే రాయగా, టెక్నికల్ సహకారాన్ని డ్రాయింగ్ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ అందించగా 8 9వ తరగతి విద్యార్థులు హర్షిత, సానియా, రోష్మిత, ఆశ్విన్, కీర్తన లు జిల్లా పరిషత్ సీఈఓ గా జిల్లా పరిషత్ చైర్మన్ గా జెడ్పిటిసి సభ్యులుగా ప్రెస్ రిపోర్టర్లుగా పాత్రల్లో నటించి అందరి మన్ననలు పొందారు. వీరి నటనకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కృష్ణకుమారి అభినందనలు తెలియజేశారు.






## ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

**ఖానాపూర్ టౌన్ ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించినారు. శివాజీ నగర్ లోని శివాజీ విగ్రహం దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండ సురేష్ శివాజీ యొక్క గొప్పతనమును వివరించినారు. విద్యానగర్లోని ఎన్టీఆర్ చౌక్ దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో కాశవేణి ప్రణయ్, వెంకటేశ్ మాట్లాడినారు. ప్రతి ఒక్కరూ శివాజీని ఆదర్శంగా తీసుకుని హిందూ ధర్మాన్ని కాపాడాలని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో బిజెపి నాయకులు, బజరంగ్దళ్ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, హిందూ సంఘాల నాయకులు, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీ పీ ఎఫ్ జీ ఏ రాష్ట్ర అధ్యక్షునిగా రామగిరి మహేష్ కుమార్ ఎన్నిక



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రొఫెషనల్స్ ఫిషరీస్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (టీ పీ ఎఫ్ జీ ఏ)రాష్ట్ర అధ్యక్షుడిగా బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తికి చెందిన ఫిషరీస్ డిపార్ట్ మెంట్ సీనియర్ సైంటిస్ట్ రామగిరి మహేష్ కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్ లో జరిగిన ఫిషరీస్ గ్రాడ్యుట్స్ సమావేశంలో ఏకగ్రీవంగా రామగిరి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏమేరకు నియామకపు పత్రాన్ని పీ వీ నర్సింహారావు వెటర్నరీ యూనివర్సిటీ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్ అందజేశారు. ఈసందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆక్వా రైతులకు చేపల పెంపకంలో ఎటువంటి సమస్యలు వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రొఫెషనల్ ఫిషరీస్ గ్రాడ్యుయే ట్స్ అందరినీ ఏకం చేసి రాష్ట్రంలో చేపల పెంపకం కొరకు రైతులను ప్రోస్తాహిస్తామని ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసి సంఘాన్ని పటిష్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

### పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు కార్మికుల ఖాతాలో జమాచెయ్యాలి
### - మినీ అంగన్వాడీలను ఇతర జిల్లాల్లో ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది మన జిల్లాలో ఇప్పటివరకు - మినీ అంగన్వాడీలకు ఆర్డర్ కాపీలు ఇవ్వలేదు త్వరగా ఇవ్వాలని సిఐటియు డిమాండ్

**అదిలాబాద్,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లితెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు




పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశాము. నాలుగు 10 2023 అంగన్వాడీ జేఏసీ సిఐటియు మరియు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ గార్లతో చర్చలు జరిగాయి. పర్మనెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల ఆయనకు ఒక లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని 65 సంవత్సరాలు లోపు రిటైర్మెంట్ అంగన్వాడీ టీచర్లకు ఆయనకు పిఆర్ఎస్ వర్తింప చేస్తామని తెలంగాణ రాష్ట్రం రెండవ పిఆర్సిలో ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన 5%ఐఆర్ అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా సెలవు ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని మిగిలిన సమస్యలపై వాటిని ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ గారి సమక్షంలో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పారు పిఆర్సి ప్రకటించే సందర్భంలో వేతనాలు పెంచుతామని స్పష్టంగా హామీ ఇచ్చారు మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 2023 అక్టోబర్ 4న విరమించాము.నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వము మా సమస్యలు పరిష్కారం చేస్తుందని అనుకున్నాము కానీ 3 నెలలు అవుతుంది కానీ ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదు.జీవనం కొనసాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి మా ఖాతాల్లో డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాము ఇతర జిల్లాల్లో మినీ అంగన్వాడీలను మేన్ అంగన్వాడీలుగా ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు అదిలాబాద్ జిల్లాలో మినీ అంగన్వాడీలకు ఆర్డర్ కాపీలు ఇవ్వలేదు వారికి ఆర్డర్ కాపీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. పదవ తరగతి చదివిన ఆయాలకు టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని.పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నాము. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఇదేరా డిమాండ్లన్నింటినీ పరిష్కారం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అగ్గిమల్ల స్వామి, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటమ్మ, యూనియన్ జిల్లా కోశాధికారి పి. రత్నమాల జిల్లా నాయకులు సునీత,సుభద్ర, ముక్తా,సుభద్ర, కౌసల్య, రాధా, డి.శకుంతల,పంచ పూల,పద్మ,రాదమ్మ,కళావతి,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నూతన తహసిల్దార్ గా కే.వై ప్రసాద్
## - ఎమ్మెల్యేను వినోద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన తహసిల్దార్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నూతన తాసిల్దారుగా కే.వై ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తాసిల్దార్ వెంట ఆర్ఐ ఆదిలక్ష్మి, విజయలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చి కుక్క స్వైర విహారం

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్,ఎల్ఐసి కాలనీలో సోమవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. కాలినీకి చెందిన 40 మందిపై దాడి చేసి కరవడంతో బాధితులు అందరూ స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స కోసం చేరారు.పిచ్చికుక్క ఉదయం నుండి కాలనీలో తిరుగుతూ కనపడిన వారినల్ల కరుస్తూ ఉండడంతో కాలనీ వాసులందరూ బయటకు అడుగు పెట్టాలంటే భయాందోళనలకు గురవుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆ పిచ్చికుక్కను బంధించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## ఘనంగా ఛత్రపతమహరాజ్ జయంతి







**గుడిహత్నూర్: ఫిబ్రవరి 19 మేజర్ సూర్య న్యూస్,**

ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు మన్నూర్, లింగాపూర్, తోషం లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మండల కేంద్రంలోని శివాలయ కళ్యాణ మండపంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శ్రీరామ సేన్ చత్రపతి శివాజీ యువసేన హిందు వాహిని ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించి బస్టాండ్ ముందర జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్ హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు ఆర్యన్ మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వామన్, పటేల్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిడా కేంద్రే లక్ష్మణ్, మాజీ సర్పంచ్, రవి నాయక్, నాయకులు జాదవ్ రమేష్ అనిల్ కైలాస్ పి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జె.శారద

**మంచిర్యాల ,ఫిబ్రవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా పౌరసంబంధాల అధికారిగా జె.శారద సోమవారం బాధ్యతలు స్వీకరించి జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత చేరువుగా విధులు నిర్వహించాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, మీడియా సెంటర్లో ఎన్నికల అధికారులు, మీడియా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలని అన్నారు.



సూర్య

మంగళవారం 20 ఫిబ్రవరి, 2024

# బాసరలోఅలరించిన అష్టావధానం

**ముథోల్ ,ఫిబ్రవరి19, సూర్య మేజర్ న్యూస్ :**



బాసర్ నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము సరస్వతి స్తూప కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల ఆశ్రమములో జరిగిన అష్టావధాన కార్యక్రమం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో అవధానిగా ఎంవి పట్వర్ధన్, పృచ్ఛకులుగా డాక్టర్ కోవెల శ్రీనివాసచార్య, పొందిడి పురుషోత్తం రావు, జాదవ్ పుండలిక్ రావు పాటిల్, పీసర శ్రీనివాస్ గౌడ్, గంగుల చిన్నన్న, కదారి దశరథ్, కొండూరు పోతన్న,బసవ రాజు, ఆశ్రమ వ్యవస్థాపకులు అంబికానాథ శర్మ, కవయిత్రి ఆవుల చంద్రకళ, తెలుగు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్సి గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**కుబీర్,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని కలిసి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుబీర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ గొప్ప పరిపాలన దక్షత కలిగిన నాయకుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే హన్మండ్లు,విడిసి చైర్మన్ నిమ్మ లక్ష్మణ్,మరాఠా సంఘం అధ్యక్షులు,నాగోరావు పటేల్,మోనాజీ పటేల్,ఉప సర్పంచ్ దత్తాత్రి,మాజీ ఎంపిటిసి తోకల రాములు,కుబీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెంచు రాములు,ఆదర్శ రైతు కుబ్రే హన్మండ్లు,గ్రామ యువకులు సతీష్,అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోరా గ్రామంలో వైభవంగా శివాజీ జయంతి వేడుకలు



**లోకేశ్వరం,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలను ఆరే మరాఠా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.అంజనేయులు మాట్లాడుతూ పరిపాలన దక్షత కలిగిన గొప్ప రాజు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.

## గొప్ప పరిపాలన దక్షత కలిగిన రాజు శివాజీ మహారాజ్

**-బైంసా డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు డా.మోహన్**

**భైంసా,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఏపీనగర్ లో చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యకమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భైంసా డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు డా.మోహన్ మాట్లాడుతూ గొప్ప పరిపాలన దక్షత కలిగిన రాజు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ కౌన్సిలర్లు చందులాల్,సాహెబ్ రావ్,కాలనీ పెద్దలు విట్టల్ పటేల్,అవుదుత్ పటేల్,చోండి రాజేశ్వర్,లంక గంగాధర్,సారథి,మాధవ్ పటేల్,నందు బాయ్, తదితరులు పాల్గొన్నారు.




## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే

**తానూర్, ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**




తానూర్ మండలంలోని ఎల్వి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయన శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ భద్రతకు పాటు పడుతూ,దేశహితం కోసం ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజ ఉద్ధరణ కోసం పాటుపడుతూ సంస్కృతి,సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు,విగ్రహా కమిటీ సభ్యులు, గ్రామస్తులు,హిందూ వాహిని కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## అర్లీ (కే) గ్రామంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**తలమడుగు,ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని అర్లీ (కే) గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామస్తులు గ్రామ యువకులు ఘనంగా నిర్వహించుకున్నారు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేస్తూ నివాళులు అర్పించారు. శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని గ్రామ పెద్దలు యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో హిందూ వాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఏషియన్ శ్రీనివాస థియేటర్ నుండి శోభ యాత్ర నిర్వహించారు.ఈ శోభాయాత్ర శ్రీనివాస థియేటర్ నుండి మార్కెట్, బెల్లంపల్లి చౌరస్తా, లక్ష్మీనారాయణ టెంపుల్, వరకు సాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ శోభాయాత్రలో సుమారు 300 నుండి 500 వరకు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భవాని జై శివాజీ ఒరెత్తిన నినాదాలు

**తలమడుగు, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలకేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సాయంత్రం తలమడుగు గ్రామ పురవీధులలో డీజే చెప్పులతో శివాజీ మహారాజ్ మరియు హిందు వాహిని శ్రీరాముడి హనుమాన్ పాటలతో గ్రామమంతా మూత మోగిపోయింది జైశ్రీరామ్ జై శివాజీ జై భవాని అనే నినాదాలు ఒరెత్తించిన గ్రామస్తులు యువకులు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు గ్రామస్తులు యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు నీటి ప్రారంభించిన చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని కన్నాల బస్తి స్మశాన వాటికకు నీటి సరఫరా కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ స్మశాన వాటికకు వచ్చే వారికి నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడేవారని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో మంచినీటి పైపులైను వేసి టాప్ కనెక్షన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.2,14 వార్డుల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. కాంగ్రెస్ హయాంలో బెల్లంపల్లి అభివృద్ధి పదంలో నడుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవికుమార్ రవికుమార్ కాంగ్రెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు పాలకుల బిక్ష కాదు

**అడ్వకేట్,విఏసిసి చైర్మన్ డా. రాజలింగు మోతె**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**

మానవ హక్కులు పాలకుల బిక్ష కాదని అడ్వకేట్ విజిలెన్స్ & యాంటీ కరప్షన్ కౌన్సిల్ – వి ఏ సి సి చైర్మన్ డా. రాజలింగు మోతె అన్నారు. సోమవారం పట్టణంలోని వి ఏ సి సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వేల్పుల వెంకటస్వామిని ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను చైర్మన్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మానవ హక్కులు ప్రతి వ్యక్తికి పుట్టుకతో వచ్చే హక్కులనీ,ప్రతి సామాన్యుడికి ఈ హక్కులు అత్యవసరమైనవి అని అన్నారు. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు సర్వసాధారణ మయ్యాయని ఆయన అన్నారు.ప్రజా ప్రతినిధులు తమ ఊకదంపుడు ఉపన్యాసాలలో చెబుతున్నట్టుగా చట్టం ముందు అందరూ సమానులే అంటున్నట్లు,వారి పాలనలో మాత్రం ఆచరణలో కనిపించడం లేదన్నారు.ప్రభుత్వాలు చెబుతున్నది ఒకటే ఆచరిస్తున్నది ఇంకొకటిగా.. దేశంలో మహిళలు, బాలికల పట్ల హత్యలు, జాతి వివక్ష దాడులు నేటికి సమాజంలో కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు మాత్రం మానవ హక్కుల ఉల్లంఘన పట్ల చిత్త శుద్ధితో ముందడుగు వేసినట్లు కనిపించడం లేదన్నారు. కార్యక్రమంలో సభ్యులుకలవల సతీష్ కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటర్ తుది జాబితా విడుదల
## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

భారత ఎన్నికల సంఘం నిబంధనలందరికీ ఓటరు జాబితా దిశగా సవరణ కార్యక్రమం 2024లో



భాగంగా తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస రాజ్ అన్నారు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనకు ఎన్నికల అధికారి స్వర్న కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల



కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఆర్డీవోలుతో ఓటర్ జాబితా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఓటింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా కారణ కార్యక్రమం 2024 లో భాగంగా ఫారం 6 7 8 ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి సమగ్ర విచారణ జరిపి పరిష్కరించి ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు సూచనలను తీసుకొని మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని 18 సంవత్సరాల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని సర్వీసు ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృత ప్రజా కార్యక్రమాలు నిర్వహించాలని ఓటర్ నమోదుకు జనవరి 1 2024 కింద తీసుకొని 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ జాబితా రూబించడం జరిగిందని శాసనసభ సెగ్మెంట్ల భారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి దొరికాయించుకోవాలని తెలిపారు ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలి కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ గోర్కడే మాట్లాడుతూ ఎన్ ఎస్ ఆర్ లో 2024 భాగంగా ఓటర్ నమోదు పేరు చిరునామా మార్పులు మరణించిన వారి వివరాలు తొలగింపు పై భారత ఎన్నికల సంఘం నిబంధనకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు జిల్లాలో సెక్టార్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పోలింగ్ నిర్వహణ కొరకు అధికారులు సిబ్బంది వివరాలు సేకరించడం జరిగింది అని సహాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పోస్టల్ ప్యానల్ జారీ చేసి సిబ్బందికి తగు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు సమర్థవంతమైన పటిష్టమైన ఎన్నికల నిర్వహణ కొరకు లైన్ స్టార్టింగ్ వీడియో సర్వే ఏలియన్స్ బృందావనకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల విభక్తి వారి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు ఆడియో సురేష్ తహసిల్దార్ లో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హంతకుడిని కఠినముగా శిక్షించాలని ధర్నా
## ... ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

**ఖానాపూర్ రూరల్ ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**

అలేఖ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టినారు. కుటుంబ సభ్యులతో కలిసి నిర్మల్ ఖానాపూర్ రహదారిపై బైఠాయించినారు. వీరి ధర్నాతో ఖానాపూర్- నిర్మల్, ఖానాపూర్- మెట్పల్లి కి రాకపోకలు స్తంభించిపోయినవి. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను శిక్షించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.



## అంగన్వాడీలో సీమంతం కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ ఫిబ్రవరి 19**
**సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి పాఠశాలలో గర్భిణీ లావణ్య కు సీమంతం కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆయా కౌసల్య, కిశోర బాలికలు, ఇతర స్త్రీలు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 19 ,సూర్య మేజర్ న్యూస్**

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ. మహారాజ్ జయంతి వేడుకలు బహుముఖ




ప్రతిభశాలి, బహుజన మహావీరుడు, లౌకిక వాది, మరాఠ చక్రవర్తి ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలీ . సోమవారం స్థానిక కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా. సమాజంలో సమానత్వాన్ని పాటించింది శివాజీ చక్రవర్తి మాత్రమే అన్నారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ తీసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని కొమ్ముగూడెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారక
## మంచిర్యాల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**

మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారక మంచిర్యాల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను రామక్రిష్ణపూర్ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో సోమవారం ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ఈ సందర్భంగాఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాకా జీవితం



సామాన్యుడిగా ప్రారంభించి 70 వేల మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించారు అని అన్నారు, అదేవిధంగా సింగరేణి సంస్థ నష్టాల బారిన పడినప్పుడు 400 కోట్లను ఇప్పించి సింగరేణిని కాపాడారు.

లక్షమంది కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పించారు.రూరల్ డెవలప్మెంట్ కోసం 1998 లో కేంద్ర జౌళి శాఖ మంత్రిగా కొనసాగిన కాలంలో ఐదువేల బడ్జెట్ నుంచి 25వేల బడ్జెట్ పెంచేందుకు కృషి చేశారు.ప్రస్తుతం అది లక్ష కోట్లకు చేరుకుంది. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేసే కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత కాకా కే దక్కుతుంది,ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ను ఒప్పించి ప్రాజెక్ట్ ఏర్పాటు కు కృషి చేశారు, హెచ్ సి ఏ ప్రెసిడెంట్ గా తాను వున్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధి, క్రీడాకారులను ప్రోత్సహించాను. పెద్దపల్లి పార్లమెంటుకు పరిమితం కాకుండా క్రికెట్ క్రీడను తెలంగాణ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు వచ్చే ఏడాది నుంచి కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తాం అని అన్నారు, ఇందుకుగాను యువనేత గడ్డం వంశీకృష్ణ ఆలోచనతోనే తెలంగాణ స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నాం అని తెలియజేశారు,



## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించిన తల్లిదండ్రులు

**ఖానాపూర్ టౌన్ ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పాఠశాల విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించాలని గ్రీవెన్స్ లో అధికారులకు పిల్లల తల్లిదండ్రులు వినతిపత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా చిన్న రాజన్న మాట్లాడుతూ గత సంవత్సరము మస్కాపూర్ పాఠశాల పిల్లలకు అల్పాహారం కోసం 60వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, ఈ సంవత్సరం కూడా కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బైరి శ్రీనివాస్, అమంద శంకర్ పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన అభ్యాస గురుకులం విద్యార్థులు

**సోన్, ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల అభ్యాస గురుకులం విద్యార్థులు ఆదివారం బెల్లంపల్లి లో జరిగిన 2వ జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ లో అభ్యాస గురుకులం విద్యార్థులు గుమ్ముల శైలజ,ఇందూరి సంజయ్,కొత్తకాపు అభివరున్ , బర్మా సృజన్ ,బర్మా ధనుష్, నీలం మైక్షిత్ లు కరాటే లో కాటస్ విభాగంలో ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిల్చి బంగారు పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్ తెలిపారు. అలాగే కాంచరి శాన్విక, ఇలాసారం శ్రీనిధి , ఎల్లుల్ల సిద్దార్థ లు తృతీయ స్థానంలో నిల్చి కాంస్య పతకాలు సాధించారాని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ తెలియజేసారు.పతకాలు సాధించిన విద్యార్థులను ,కరాటే మాస్టర్స్ చిరంజీవి , భూషణ్ లను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్,ఉపాధ్యాయ బృందం పోషకులు, తోటి విద్యార్థులు అభినందించారు.




## ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులకు నిర్మాణానికి శంఖుస్థాపన

**నిర్మల్ ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలో బెస్తవార్ పేట్లో గల జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పథకం మంజూరైన నిధుల ద్వారా అదనపు గదుల నిర్మాణానికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. తాను అన్నింటికంటే విద్యకే ముఖ్య ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. రాబోవు రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నియోజకవర్గంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**పెంబి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి సోమవారం సిమన్స్ పార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పెంచాల సత్యనారాయణ రావ్ ఆర్థిక సహాయంతో సి ఆర్ఎస్ కార్యక్రమం లో భాగంగా 2023-2024 ఆర్థిక సంవత్సరంనకు సంబందించి నోబెల్ ఎడ్యుకేషనల్ అంపార్మెంట్ సొసైటీ ద్వారా 10కంప్యూటర్ లు ,20 స్టాండింగ్ కుర్చీలు,10 యూపిఎస్ లు,10 హెడ్ ఫోన్స్,ఒక టీవీ ఉచితంగా అందజేశారు. రానున్న రోజుల్లో 25 పాఠశాలలలో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని సత్యనారాయణ రావ్ తెలిపారు.సొసైటీ వారు చేసిన సేవలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నోబెల్ ఎడ్యుకేషనల్ అంపార్మెంట్ సొసైటీ సంస్థ అధినేత సురేష్ కుమార్, సుధాకర్ రెడ్డి, కేజీబీవీ సెక్టరాల్ అధికారి శ్రీదేవి,పాఠశాల ఎస్ఓ వీణ తదితరులు ఉన్నారు.



## ఆమె ఒక నది అని ఎవరికి తెలుసు పుస్తకం ఆవిష్కరణ

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**




ప్రముఖ రచయిత్రి బొలిశెట్టి పద్మజ రచించిన “ఆమె ఒక నది అని ఎవరికి తెలుసు” అనే పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం బుక్ ఫెయిర్ లో ఆచార్య శ్రీ రవ్వ శ్రీహరి వేదికపై నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ కవి, కథా రచయిత డైరెక్టర్ రాష్ట్ర జ్యుడీషియల్ మంగారి రాజేందర్ (జింబో) ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథిగా రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మామిడి హరికృష్ణ, మరికొంత మంది ప్రముఖులు, కవులు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా మందమర్రి మండల గిర్ధవార్ గా రాణిస్తూ మంచి అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ, రచయిత్రి పద్మజా బొలిశెట్టి మరిన్ని రచనలు చేస్తూ, గొప్ప రచయిత్రిగా ఎదగాలని ఆకాంక్షించి అభినందించారు. ఈ కార్యక్రమానికి కవి సంగమం కవి యాకుబ్ అధ్యక్షత వహించగా తొలిప్రతిని మహేష్ తోట అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం పుప్పాల, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రఘు, ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మ, వెంకట్ కిషన్ ఇత్యాల తదితరులు పాల్గొన్నారు.

## క్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ జెసి పట్టుకున్న రెవెన్యూ సిబ్బంది

**వేమనపల్లి, ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్**



మండలం జిల్లెడ శివారులోని ప్రాణహిత కాలువ సమీపంలో మట్టిని అక్రమంగా జెసిపి ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న రన్న సమాచారం మేరకు తాసిల్దార్ సిబ్బంది ఆర్ ఐ లక్ష్మణ్ సోమవారం ఎలాంటి అనుమతులు పట్టుకున్నామని అన్నారు.జిల్లేడ నుండి జక్కపల్లి కి మంజూరైన సుమారు ఐటీడీఏ 1కోటి 30 లక్షలు రోడ్డుకు మట్టిని తరలిస్తున్న సమయంలో పట్టుకోవడం జరిగిందని అన్నారు.

## ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూములు ఇవ్వాలి

**నిర్మల్ ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని చైన్ గేట్ నుండి బంగల్పేట్ వరకు రోడ్డు వెడల్పు చేయడంలో రోడ్డుకు ఇరువైపులా ఇండ్లను కోల్పోయిన 170 మందికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిల్ సభ్యులు జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ను కలిసారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఇండ్లను కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**నిర్మల్ ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోనీ నాయుడివాడ కాలనీలో కేంద్ర ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఎంపీ లాడ్స్ నిధులతో 8 లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. నిర్మల్ పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్, మున్సిపల్ కమిషనర్ తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## ఎంవి డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

## సింగరేణి సిఎండి కి వినతిపత్రం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఎంవి డ్రైవర్లు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, మా సమస్యలు పరిష్కరించాలని ఎంవి డ్రైవర్లు సింగరేణి సిఎండి బలరాం నాయక్ ను కోరారు. మందమర్రి ఏరియాలో సోమవారం పర్యటించిన సందర్భంగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంవి డ్రైవర్లు మాట్లాడుతూ సమస్యలపై సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఎంవి డ్రైవర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి డ్రైవర్లు ఎస్ చంద్రశేఖర్, పి లక్ష్మణ్, ఎన్ఎం శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ఎండి సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





## జాతర పనులను పరివేక్షించిన ఎమ్మెల్యే వివేక్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్**



మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే-1ఎ లో సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమ్మక్క సారక్క జాతర గద్దెలను దర్శించి ఇక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## వన దేవతల చెంతకు వెళ్ళే భక్తులకు సురక్షితంగా చెరవేత

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర చెంతకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం సమ్మక్క సారలమ్మ జాతర తొలి స్పెషల్ బస్సును వివేక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మందమర్రి పట్టణం నుండి 55 స్పెషల్ బస్సులను టిఎస్ఆర్టిసి నడిపిస్తుందని ఈ సౌకర్యాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన భారాస నేతలు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను సన్మానించిన భారాస నేతలు. సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ నేతలు కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు జె రవీందర్, సీనియర్ నాయకులు బండారి సూరిబాబు, మద్ది శంకర్, తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, ఈశ్వర్, తోట సురేందర్, భట్టు రాజ్ కుమార్, మంద తిరుమల్ రెడ్డి, రాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలి

## సింగరేణి సిఎండి బలరాం నాయక్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదికత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పనిచేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ సూచించారు. సోమవారం మందమర్రి ఏరియా పర్యటనలో భాగంగా ఏరియాలోని కేకే ఓసిపి ని, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ లతో కలిసి సిఎండి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓసిపి అధికారులు సిఎండి బలరాం ను శాలువాతో ఘనంగా సన్మానించి మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఓసిపి మేనేజర్ ఎం వీరయ్య, ఓసిపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే వివేక్, సీ&ఎండి బలరాం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్.**




సింగరేణి ఏరియాలోని పరిసర ప్రాంతాలలోని విద్యార్థులు, నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే దిశగా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ లు కోరారు. మందమర్రి ఏరియాలోని సింటమ్స్ లో సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రపంచస్థాయిలో రూపు దిద్దరాని, సింగరేణిలో మొట్ట మొదటిసారిగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మందమర్రి ఏరియాలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం మొట్టమొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్వికె శ్రీనివాస్, ఏఐటియుసి యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు, రాష్ట్ర ఆర్డిఎస్డిఈ జాయింట్ డైరెక్టర్ విద్యానంద్, యూనియన్ నాయకులు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ మండల అధ్యక్షులుగా ఐదు వెంకటేష్



**పెంబి, ఫిబ్రవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల నూతన బీజేపీ మండల అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన ఐదు వెంకటేష్ ను నియమిస్తూ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి ఆదేశాలను ఆదివారం జారీ చేశారు. ఈ సందర్భంగా ఐదు వెంకటేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను బీజేపీ పార్టీ మండల అధ్యక్షునిగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పెంబి మండలంలో బీజేపీ పార్టీని బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెంకటేష్ తెలిపారు.